పలుచోట్ల నేడు విద్యుత్ సరఫరా బంద్

జవహర్‌నగర్, మే 21: 11కేవీ జవహర్‌నగర్ ఫీడర్‌లో చెట్ల కొమ్మలను కత్తిరించడం, విద్యుత్ లైన్ల మెయింటనెన్స్ పనుల కారణంగా శివాజీనగర్ ఫీడర్‌లోని శ్రీరామ్‌నగర్, శివాజీనగర్, సుక్కమ్మకుంట, విఘ్నేశ్వరకాలనీ, సంతోష్‌నగర్, కళ్యాణ్ సులోచన ప్రాంతాల్లో బుధవారం ఉదయం 10నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని... అదేవిధంగా బాలాజీనగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని మార్కెట్‌రోడ్, సిల్వాసీగల్లి, ముత్తుస్వామికాలనీ, మోహన్‌రావుకాలనీ, వేంకటేశ్వరకాలనీ, భక్తబాయికాలనీ, వీరభద్రకాలనీ, ఎక్స్‌సర్వీస్‌మెన్‌కాలనీ, సుస్మితనగర్, ఆనంద్‌నగర్ కాలనీల్లో మధ్యాహ్నం 3నుంచి 5గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయబడుతుందని, బాలాజీనగర్ విద్యుత్ ఏఈ ఎర్రన్న తెలిపారు.

నాగారం, దమ్మాయిగూడలో ..

మేడ్చల్ కలెక్టరేట్: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 11 కేవీ శిల్పా నగర్ ఫీడర్ పరిధిలోని పలు కాలనీల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 వరకు,11కేవీ బాబురెడ్డి కాలనీ ఫీడర్ పరిధిలోని పలు కాలనీలలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అలాగే దమ్మాయిగూడ పరిధిలోని 11కేవీ సాయిప్రియ ఫీడర్ పరిధిలోని పలు కాలనీల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 వరకు, 11 కేవీ అయ్యప్ప ఫీడర్ పరిధిలోని పలు కాలనీల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంట్ ఉండదని ఏఈలు కామేశ్వర్‌రావు, శ్రీనివాస్ చెప్పారు.

భోగారంలో..

కీసర: మండల పరిధి భోగారం ఫీడర్ 11కేవీ ఫీడర్ 33బై11కేవీ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ కోత విధిస్తున్నామన్నామని ఏఈ మురళీకృష్ణ తెలిపారు.

ఉప్పల్ సబ్ స్టేషన్ పరిధిలో..

ఉప్పల్: ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఘట్‌కేసర్ ఫీడర్ పరిధిలోని అన్నపూర్ణకాలనీ, బీరప్పగడ్డ, ఓల్డ్‌భరత్‌నగర్, న్యూభరత్‌నగర్, శ్రీనగర్‌కాలనీ, కావేరి నగర్, ధర్మపురికాలనీ ప్రాంతాలలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ ఉండదని ఏఈ నిఖిల్ తెలిపారు. అదేవిధంగా చిలుకానగర్ ఫీడర్ పరిధిలోని గణేష్‌నగర్, సెవెన్‌హిల్స్‌కాలనీ, సాయిరాంనగర్, శ్రీనివాసహైట్స్, అపూర్వహైట్స్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 1.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు. ఆదర్శనగర్ ఫీడర్‌లోని సాయిరాంనగర్, ఆదర్శనగర్, వెంకటేశ్వరకాలనీ, ఆనంద్‌నగర్, న్యూహేమనగర్, పద్మవతికాలనీ, బాలజీహిల్స్ ప్రాంతాలలోమధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు.

రాంరెడ్డినగర్, దేవేందర్‌నగర్ ఫీడర్లలో..

రాంరెడ్డినగర్ ఫీడర్ ఐడీఏ ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలోని బాలకృష్ణనగర్, కేసీఆర్‌నగర్, సాయికృష్ణకాలనీ, శ్రీరామకాలనీ, వెంకటసాయినగర్, శ్రీనగర్‌కాలనీ, అన్నపూర్ణకాలనీ, సబేరాకాలనీ, కురుమనగర్, సత్యనగర్, కేటీఆర్‌నగర్, భరత్‌నగర్, కామాక్షిపురం ప్రాంతాలలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ భగాయత్ ఏఈ కిరణ్‌కుమార్ తెలిపారు. అదేవిధంగా దేవేందర్‌నగర్ ఫీడర్‌లోని లక్ష్మీనారాయణకాలనీ, దేవేందర్‌నగర్, బస్తీదవాఖాన లేన్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

రవీంద్రనగర్ ఫీడర్ పరిధిలో..

రవీంద్రనగర్ ఫీడర్ పరిధిలోని జేఎస్ఎన్‌కాలనీ, ఎస్ఎస్‌నగర్, మహేశ్వరీ నగర్, రవీంద్రనగర్ ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు,అదేవిధంగా హెచ్ఎంటీనగర్ ఫీడర్ పరిధిలోని హైకోర్టుకాలనీ, బ్యాంక్‌కాలనీ, హెచ్ఎంటీనగర్ రోడ్డు నంబర్ 2 నుంచి 12 వరకు, బాపూజీ నగర్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నామని హబ్సిగూడ ఏఈ రాంరెడ్డి పేర్కొన్నారు.

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో..

మల్కాజిగిరి: మల్కాజిగిరి సర్కిల్ మధురానగర్, వాజ్‌పేయినగర్, ఆర్‌కే నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11నుంచి 12.30గంటల వరకు మధురానగర్ స్ట్రీట్ నంబర్ 1,2,3,4,5, శ్రీకాలనీ. 12.30నుంచి 14.00గంటల వరకు ఆర్‌కే పురం, శ్రీకాలనీ, బాలాజీకాలనీ, అంతయ్యకాలనీ, జీకే నగర్, సంతోష్‌కాలనీ, ఆర్‌కే నగర్, చాణిక్యపురి కాలనీలు. కృపానంద ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3నుంచి 4.30గంటల వరకు ఆనంద్‌బాగ్ వెస్ట్, ఏడీఆర్ పక్కలో, కృపానంద అపార్టుమెంట్స్‌లలో విద్యుత్ సరఫరా ఉండదు.

చర్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలో..

చర్లపల్లి: చర్లపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ వాసవి శివనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు అదేవిధంగా 11కేవీ సాయినగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3నుంచి 5గంటల వరకు మారుతినగర్, వైష్ణవి ఎన్‌క్లేవ్, వాసవిశివనగర్, సామ్రాట్ నగర్, అమూల్య హోమ్స్, న్యూ వాసవి శివనగర్, గణేశ్‌నగర్, సోనియాగాంధీనగర్, లక్ష్మీనర్సింహకాలనీ, శోభదయనగర్, ఎంఆర్‌ఆర్ కాలనీ, మీనాక్షినగర్, శివసాయినగర్, నాగర్జుననగర్ కాలనీ, రెడ్డి కాలనీ, సుభాష్‌నగర్, కృష్ణారెడ్డినగర్, సాయినగర్, నాగర్జుననగర్ కాలనీ, చక్రీపురం, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఏఈ పృథ్వీరాజ్ తెలిపారు.

కుషాయిగూడ పరిధిలో..

కుషాయిగూడ సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ కుషాయిగూడ ఫీడర్‌లో మధ్యాహ్నం 2నుంచి 3గంటల వరకు టీఎస్ఐఐసీ కాలనీ, నార్త్ కమలానగర్, కుషాయిగూడ పారిశ్రామికవాడ, కుషాయిగూడ తదితర ప్రాంతాల్లో, అదేవిధంగా 11కేవీ కమలానగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 4 నుంచి సాయంత్రం 5గంటల వరకు సుభాష్‌చంద్రానగర్, మార్కండేయనగర్, పరిమళనగర్, కుషాయిగూడ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని ఏఈ రామకృష్ణ తెలిపారు.

సైనిక్‌పురి సబ్ స్టేషన్ పరిధిలో..

కాప్రా: సైనిక్‌పురి సబ్‌స్టేషన్ పరిధి11కేవీ హైటెన్షన్ రోడ్ ఫీడర్ (జనప్రియ సబ్‌స్టేషన్)పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటలవరకు నేతాజీనగర్, నందిని హాస్పిటల్, చంద్రపురి, మంజు, అశోక్ ఎవెన్యూ, అశోక్ మణిపురి కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ నరేందర్ తెలిపారు. అలాగే 11కేవీ గ్రీన్‌పార్క్ ఫీడర్ పరిధిలోని గ్రీన్ పార్క్ కాలనీ, సాయిలీల, రాందాస్‌నగర్, ప్రశాంత్‌నగర్, ఆశాహాస్పిటల్ పరిధిలో మధ్యాహ్నం 12.30 నుంచి 2 గంటలవరకు విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్టు ఏఈ తెలిపారు.

మౌలాలి పరిధిలో..

11కేవీ మౌలాలి ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటలవరకు ఓల్డ్ మౌలాలి, రావునగర్, ఎస్‌పీనగర్, హనుమాన్‌నగర్, డైమండ్ హిల్స్, గోపాల్‌నగర్, బాగ్ ఏ హైదరీ, మహాలక్ష్మి దేవాలయం, కస్తూరిబానగర్, ఆండాళ్‌నగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలపివేస్తున్నట్టు ఏఈ వెంకట్‌రెడ్డి తెలిపారు.అలాగే 11కేవీ వెంకటేశ్వరనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటలవరకు వెంకటేశ్వరనగర్, హెచ్‌బికాలనీ ఫేజ్ 2, ఎల్ఐజీ, ఎంఐజీ, ఈడబ్లుఎస్, ఇందిరానగర్, లక్ష్మీనగర్, జేబీ గార్డెన్స్ వెనుక వైపు కాలనీలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.

అల్వాల్ సర్కిల్ పరిధిలో..

మల్కాజిగిరి: అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం, తిరుమలగిరి, ఆర్‌కే హోం, రెడ్డి ఎన్‌క్లేవ్ ఆఫీసర్స్ కాలనీల ఫీడర్ పరిధిలో ఉదయం 10నుంచి 11.30గంటల వరకు ఏఆర్ఏ హోమ్స్, రుక్మిణి ఎన్‌క్లేవ్, సుందరమ్మకాలనీ, శాంతినికేతన్ ఎన్‌క్లేవ్ కాలనీలు. 12నుంచి 13.30గంటల వరకు సూర్యనగర్, అల్వాల్ మెయిన్ రోడ్డు, అల్వాల్ 3.00నుంచి 16.30గంటల వరకు ఆశా ఆఫీసర్స్,ఆఫీసర్స్ కాలనీ, గాంధీనగర్, హరిజన బస్తీల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

సమస్యలు పరిష్కరించాలి

దుండిగల్, మే 21: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణను మంగళవారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన ప్రజలు, యువకులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి తమ తమ ప్రాంతాల్లోని సమస్యలు పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ తుడుం పద్మారావుతోపాటు పలువురు సంక్షేమ సంఘం ప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు

ఎన్‌టీఆర్‌నగర్‌లో డ్రైనేజీ మురుగు నీటిసమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్

కాప్రా, మే 21: మీర్‌పేట్ హెచ్‌బికాలనీ డివిజన్ ఎన్‌టీఆర్‌నగర్‌లో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటానని ఆ డివిజన్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ అన్నారు. మంగళవారం ఎన్‌టీఆర్‌నగర్‌లో డ్రైనేజీ నీరు బయటకు పొంగుతూ స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిసి కార్పొరేటర్ ఆ కాలనీలో పర్యటించి సమస్యను పరిశీలించారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ గతంలో వేసిన డ్రైనేజీ పైపులైను వ్యాసం చిన్నదిగా ఉండటంతో డ్రైనేజీ నీరు బయటకు పొంగి ప్రవహిస్తున్నదని, దానితోపాటు వ్యర్థాలు రోడ్లపైకి చేరి దుర్వాసన రావడంతో రోడ్డుపై వెళ్లేవారికి ఇబ్బందులు, అసౌకర్యం కలుగుతున్నదని అన్నారు. డ్రైనేజీ సమస్య శాశ్వతపరిష్కారం కోసం ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వేణుగోపాల్, మధుముదిరాజ్, వాసు చారి, భీష్మచారి తదితరులు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్య కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

పీర్జాదిగూడ, మే21: పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని సెట్విన్ సెంటర్‌లో శిక్షణ పొందిన విద్యార్థులకు మంగళవారం నిర్వహించిన వివిధ వృత్తి, నైపుణ్య కోర్సుల పరీక్షలను సెట్విన్ ఎండీ వేణుగోపాల్ రావు పరిశీలించారు. విద్యార్థులకు మూడు రోజులు పాటు జరిగే పరీక్షల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులను సెంటర్ ఇన్‌చార్జిను అడిగి తెలుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు.నిరుద్యోగ యువత, మహిళలు వివిధ కోర్సుల్లో శిక్షణ పొంది ఎంచుకున్న రంగాల్లో రాణించి ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో మేడిపల్లి సెట్విన్ ఇన్‌చార్జి వనజ తదితరులు పాల్గొన్నారు.

వృత్తి, నైపుణ్య కోర్సుల పరీక్షలను పరిశీలిస్తున్న ఎండీ వేణుగోపాల్‌రావు

పైపులైన్ లీకేజీకి మరమ్మతులు

ఉప్పల్, మే 21 : ఉప్పల్‌లో నీటి పైపులైన్ మరమ్మతు పనులు మంగళవారం చేపట్టారు. ఉప్పల్‌లోని సూర్యనగర్, రాజ్‌నగర్‌కాలనీ, వెంకటేశ్వరకాలనీ లైన్ పనులు చేపట్టారు. దీనితో ఈ ప్రాంతాలకు నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా జలమండలి అధికారులు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పనులు శరవేగంగా పూర్తిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో చేస్తున్న లీకేజీ మరమ్మతు పనులు

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకోవాలి

కార్యక్రమంలో పాల్గొన్న డీఆర్‌డీవో సాంబశివరావు

శామీర్‌పేట, మే 21: గ్రామీణ ప్రాంత ప్రజలు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకోవాలని డీఆర్‌డీవో సాంబశివరావు అన్నారు. మంగళవారం మండలంలోని ఉద్దెమర్రి గ్రామంలో ఏర్పాటు చేసిన కట్టు మిషన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఎస్ఎస్‌టీ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల అందిస్తున్న సేవలపై అవగాహన ఉన్నప్పుడే పథకాలను అందుకునే అవకాశం ఉంటుందన్నారు.సైబర్ మోసాలను నుంచి బయటపడవచ్చన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనకు కృషి చేస్తున్న ఎస్ఎస్‌టీ సంస్థను అభినందించారు.సుకన్యసమృద్ధి యోజన పథకంలో భాగం గా 10 ఏళ్లలోపు బాలికలకు పొదుపు ఖాతాలను ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌టీ జిల్లా కో ఆర్డినేటర్ అంబిక, విశ్వనాథ్, పంచాయతీ కార్యదర్శి మోహన్ సింగ్, బీపీఎం రమేశ్, శరీఫా, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా బీరప్ప కల్యాణం

కాప్రా, మే 21: మల్లాపూర్ డివిజన్‌లో బీరప్ప కామరతి కల్యాణ మహోత్సవానికి ప్రజలు, రాజకీయనాయకులు తరలివస్తున్నారు. ఐదో రోజు జరుగుతున్న కల్యాణ మహోత్సవంలో బీజేపీ సీనియర్ నాయకులు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌పీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే బేతిసుభాష్‌రెడ్డి హాజరై పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి రాంప్రదీప్, కురుమసంఘం నాయకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

బీరప్ప కామరతి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌పీఎస్ఎస్ ప్రభాకర్, కురుమ సంఘం ప్రతినిధులు

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళి

మేడ్చల్/ఉప్పల్/మల్కాజిగిరి/ఘట్‌కేసర్/కీసర, మే 21: భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతిని సందర్భంగా కీసరలోని ప్రధాన చౌరస్తాలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి మండల కాంగ్రెస్ నేతలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జె.సత్తిరెడ్డి, ఎంపీటీసీలు,కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. అదేవిధంగా ఘట్‌కేసర్‌లో మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,నివాళులర్పించారు. అదేవిధంగా అల్వాల్‌లో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ జితేంద్రనాథ్,నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవింగా రామంతాపూర్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహం ఆవరణలో వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మేడ్చల్ పట్టణంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ నేత వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కౌడె మహేశ్, నడికొప్పు నాగరాజు, నాయకులు రమణారెడ్డి, సత్యనారాయణ, రాకేశ్, సంతోష్, సుదర్శన్ రెడ్డి, శ్యాంరావు, వరదారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో రాజీవ్ గాంధీవిగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

అక్రమ నిర్మాణంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

మేడ్చల్, మే 21 : మేడ్చల్ మండలంలో ఎల్లంపేట గ్రామంలో సర్వే నెంబరు 70, 71లలో హెచ్ఎండీఏ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న గోదాంపై చర్య తీసుకోవాలని గ్రామానికి చెందిన తుడుం రాజు జిల్లా కలెక్టర్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. పంచాయతీ కార్యదర్శి పలు దఫాలుగా నోటీసులు జారీ చేసినా నిర్మాణాలు ఆపకుండా చేస్తున్నారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి హెచ్ఎండీఏకు రాసిన దరఖాస్తుకు స్పందిస్తూ ఎన్‌ఫోర్స్ టీంను పంపించేందుకు అంగీకారం తెలిపారన్నారు. అక్రమంగా జరుగుతున్న నిర్మాణంపై వెంటనే విచారణ జరిపి, చర్య తీసుకోవాలని కోరారు.

24న సంకటహర చతుర్థి

నేరేడ్‌మెట్, మే 21 : గౌతంనగర్ డివిజన్ వాణీనగర్ విజయవినాయక ఆలయంలో మంగళవారం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణ అధికారి వెంకన్న మాట్లాడుతూ ఈనెల 24 ఆదివారం సంకటహర చతుర్థి సందర్భంగా గణపతి హోమాలు, అభిషేకాలు జరగనున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

దుండిగల్,మే 21 :ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి (కేఎస్ఆర్) అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ (ఎన్ఎంసీ) పరిధిలోని వివిధ డివిజన్‌లకు చెందిన ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీలు/బస్తీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు మంగళవారం కేఎస్ఆర్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ, తమ కాలనీలు/బస్తీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించడంతో పాటు అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, 27వ డివిజన్‌కు చెందిన ధ్యానయోగ శిక్షకురాలు, కాంగ్రెస్ పార్టీ బూత్ ఇన్‌చార్జి రమ కొలన్‌శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ధ్యానయోగం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో రత్నకుమార్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మా ప్లాట్లకు వెళ్లే దారేదీ..?

లేఔట్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను చూపుతున్న ప్లాట్ల కొనుగోలుదారులు

- నాడు దారి చూపారు..నేడు మూసేశారు..
- పోలీస్‌స్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు
- న్యాయం చేయాలని ఆందోళన

మేడ్చల్, మే 21 : 'ప్లాట్లకు వెళ్లే దారి ఇదే అని చూపిస్తూ ప్లాట్లను విక్రయించారు. అప్పులు చేసి, పైసా పైసా కూడబెట్టి, భూములు అమ్ముకొని ప్లాట్లు కొనుగోలు చేశాం. ఇప్పుడు లేఔట్‌లో చూపిన దారి లేదంటున్నారు' అని ప్లాట్ల యజమానులు పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు మంగళవారం మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి తమ గోడును వెళ్లబోసుకున్నారు. వారి కథనం ప్రకారం...మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో గౌడవెల్లికి వెళ్లే దారిలో 999, 1000, 1001 సర్వే నంబర్లలోని 6 ఎకరాల 15 గుంటల భూమిని యజమానులైన ఏర్పుల రూన్సీలక్ష్మి, ఏర్పుల కృష్ణ, ఏర్పుల లక్ష్మణ్ నుంచి హనీషా హోమ్స్ సంస్థ నిర్వాహకులు ఫణిందర్, సంజీవరావు తీసుకొని, వెంచర్ చేశారు. 160, 200 గజాల చొప్పున మొత్తం 118 ప్లాట్లు చేశారు. ఈ ప్లాట్లలోకి వెళ్లేందుకు సర్వే నంబరు 1015లోని 13 గుంటల భూమిని రోడ్డుగా చూపించారు. నగరానికి దగ్గరలో అందుబాటు ధరలో ఉండటంతో మేడ్చల్‌తో పాటు హైదరాబాద్, సిద్దిపేట, గజ్వేల్, నిజామాబాద్, కామారెడ్డి, ఆర్మూర్ తదితర ప్రాంతాలకు చెందిన వారు ప్లాట్లను కొనుగోలు చేశారు. 118కి 118 పాట్లు అమ్ముడు పోయాయి. తాజాగా లేఔట్‌లో చూపిన దారిని మూసివేసి, ఆ దారిని వినియోగించే హక్కు లేదంటూ యజమాని హరిప్రసాద్ అడ్డుకుంటున్నారని ప్లాట్ల యజమానులు ఆర్మూర్‌కు చెందిన పరమేశ్, నగరానికి చెందిన రవీందర్, ఏటిగడ్డ కిష్టాపూర్‌కు చెందిన కవిత, కుత్బుల్లాపూర్‌కు చెందిన జయరాంతో పాటు బాలరాజు, వెంకట్ రెడ్డి, వెంకటరమణ, అశోక్, బాలరాజ్ తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాట్ల కొనుగోలు సమయంలో చూపిన దారికి సంబంధించి, 2016లోనే ఎంవోయూ జరిగిందని, అందుకు సం బంధించిన పత్రాలు కూడా వారు చూపించారు. ఇప్పుడు రోడ్డు లేదంటూ 118 మంది ప్లాట్ల కొనుగోలుదారులను ఇబ్బంది పెట్టడం సరికాదని ఆందోళన వ్యక్తం చేశారు.

న్యాయం వైపు ఉంటాం: సీఐ

గౌడవెల్లి ప్లాట్ల యజమానుల ఫిర్యాదుపై సీఐ సత్యనారాయణను వివరణ కోరగా న్యాయం ఎటువైపు ఉంటే అటు వైపు తాము నిలుస్తామన్నారు.చట్ట పరిమితులకు లోబడి బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు.

వీధివ్యాపారులకు అండగా ఉంటా..

అల్లాపూర్, మే 21 : గత 30 ఏండ్లుగా పేద ప్రజలు వీధి వ్యాపారం చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటూ జీవనం సాగిస్తున్న వారిపైన ఆధికారులు కర్కషంగా వ్యవహరించి సోమవారం ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగించారు. ఈ నేపథ్యంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం సంఘటనా స్థలానికి వెళ్లి వీధి వ్యాపారులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నోఏళ్లుగా జీవనం సాగిస్తున్న వీరి కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా, కనీసం సమాచారం ఇవ్వకుండా పేద ప్రజలపై ఇలాంటి చర్యలు ఎలా చేపడుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పేద ప్రజల పొట్ట మీద కొట్టి పక్కనే ఉన్న మాల్‌కు యాజమాన్యానికి స్థానిక ట్రాఫిక్ సీఐ, జీహెచ్ఎంసీ అధికారులు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. ఈ వ్యవహరంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి వీధి వ్యాపారులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో తాను వారికి అండగా ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బాధితులకు హామీ ఇచ్చారు.

వీధి వ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

చురుకుగా ఉపాధి పనులు

కీసర, మే 21: ఉపాధి హామీతో గ్రామాల్లోని చెరువుల